# జపాను యాత్ర

ఈ మధ్య ప్రతి రోజు టెలిఫోన్‌లో మాట్లాడే ఒక స్నేహితురాలు "ఇండో-విప్పన్ కల్చరల్ ఎక్ఛేంజి సొసైటీ వారు జపాన్ యాత్ర ఏర్పాటు చేస్తున్నారు, నేను వెళ్తున్నాను. మీరూ వస్తే బాగుంటుంది" అంటూ నన్ను ప్రోత్సహించారు. ఆ విషయం విన్న మా వారు వారికి ఆఫీసు పనులవల్ల రావడానికి వీలు పడనందున "నీ ముఖ్యమైన స్నేహితులు వెళ్తున్నారు కనుక నీకు మంచి కంపెనీ వుంటుంది. తప్పక వెళ్ళు"మని మరింత ప్రోత్సహించారు. అలా ఈ యిద్దరి ప్రోత్సాహంతో ఆ సొసైటీలో మెంబర్‌గా చేరాను. ఆ తరువాత నాకు బాగా పరిచయస్తులు మరో యిద్దరు చేరారు.

వెళ్ళేది దూరదేశాలు.... మొదటిసారి. ఎంత కొత్త ప్రదేశాలయినా చదువు-సంస్కారమున్న పరిచయస్తులు, స్నేహితులు వున్నారు ఒకళ్ళ కొకళ్ళం సహాయంగా వుండి బాగా ఎంజాయ్ చెయ్యొచ్చని సరదా పడి నేనూ బయల్దేరాను. మా గ్రూపు మొత్తం పదిహేను మంది. అందులో ఏడుగురు ఆడవాళ్ళం.

## కౌలాలంపూర్

ఒక సుముహూర్తాన మద్రాసులో ఉదయం ఎనిమిది గంటలకు విమానం ఎక్కాం. మా యాత్రలో మొదటి హాల్ట్ కౌలాలంపూర్. మధ్యాహ్నం సుమారు పన్నెండున్నర గంటలకు కౌలాలంపూర్‌లో విమానం దిగాము. ఏర్‌పోర్ట్‌నుండి తిన్నగా ట్రేడ్వింగ్స్‌వారు ఏర్పాటుచేసిన టాక్సీలలో సైట్‌సీయింగ్‌కు బయలుదేరాము. సువిశాలమైన అతి శుభ్రంగావున్న రోడ్ల కిరుప్రక్కల అందమైన భవనాలు బజారులు తప్ప, జన సమ్మర్దంలేదు. కార్లు వేల సంఖ్యలో వెళ్తున్నా హారన్‌ల మోతలు వినలేదు. అసలు అక్కడి కార్లకు హారన్ అనేది వుండదేమో అనిపించింది. పెద్ద పెద్ద మనోహరమైన వనాలు, పార్కులు, తీర్చిదిద్దినట్లున్న రబ్బరుతోటలు, అన్నీ వింతగా చూస్తూ తన్మయిత చెందాము. ప్రశాంత వాతావరణం లావుందా కౌలాలంపూర్ మద్రాసునుండి వెళ్ళిన మాకు. అలా సాయంత్రం వరకు సిటీలోను, చుట్టుప్రక్కలంతా చూసుకొని మాకు బస ఏర్పాటుచేసిన చక్కని పెద్ద హోటల్‌కు చేరుకుని, ఆ రాత్రికి అక్కడవుండి మర్నాడు ఉదయం విమానంలో బాంక్

Jyothi August 72 108